रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, భ. 1923 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh, Shu 1922 Saka*

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1949 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శు. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్‌ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొఫెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# హిందూ వారసత్వ (నిరర్హతల తొలగింపు) చట్టము, 1928

## (1928 లోని 12వ చట్టము)

(20 సెప్టెంబరు, 1928)

### వారసత్వము నుండి కొన్ని తరగతుల వారసులను మినహాయించుటకు సంబంధించిన హిందూ శాసనమును సవరణ చేయుటకు మరియు కొన్ని సందేహములను తొలగించుటకైన చట్టము

వారసత్వము నుండి కొన్ని తరగతుల వారసులను మినహాయించుటకు సంబంధించిన హిందూ శాసనమును సవరణ చేయుటయు, కొన్ని సందేహములను తొలగించుటయు ఉపయుక్తమైనందున ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది.

1. (1) ఈ చట్టమును హిందూ వారసత్వ (నిరర్హతల తొలగింపు) చట్టము, 1928 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము, విస్తరణ మరియు వర్తింపు.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది హిందూ శాసనమునందలి దాయభాగశాఖ వర్తించెడి ఏ వ్యక్తికిని వర్తించరాదు.

2. హిందూ శాసనమునకు సంబంధించిన ఏదేని నియమము లేక ఆచారము ఇందుకు విరుద్ధముగా ఉన్నప్పటికిని, పుట్టుక నుండి ఉన్మత్తుడు లేక జడుడుగా ఉన్నట్టి లేక ఉండియున్నట్టి వ్యక్తి తప్ప, హిందూ శాసనము వర్తించెడి ఏ ఇతర వ్యక్తియు ఏదేని వ్యాధి, అంగవైకల్యము, శారీరక లోపము, లేక మానసిక లోపము కలిగియున్నాడను కారణ మాత్రముననే సమిష్టి కుటుంబ ఆస్తిలో ఏదేని హక్కును లేక వాటాను పొందుట నుండి మినహాయింపబడరాదు. — సమిష్టి కుటుంబ ఆస్తిలో హక్కుల నుండి వ్యక్తులను మినహాయించరాదు.

3. ఈ చట్టములోని దేదియు, అది ప్రారంభము కాక పూర్వము ప్రాప్తించిన ఏదేని హక్కుకు లేక ఉపగతమైన ఏదేని బాధ్యతకు భంగము కలిగించరాదు, మరియు ఏదేని మత సంబంధమైన పదవి విషయమున గాని, సేవ విషయమున గాని లేక ఏదేని మత లేక ధార్మిక ట్రస్టు నిర్వహణ విషయమున గాని, ఈ చట్టము చేయబడనియెడల ఉండియుండని ఏ హక్కునుగాని ఈ చట్టము ఎవరేని వ్యక్తికి ఒసగునని భావించబడరాదు. — వ్యావృత్తి. మినహాయింపు.